**గౌరవనీయ న్యాయమూర్తి సి.వి.నాగార్జున రెడ్డి**

**సివిల్ మిస్ లేనియస్ అప్పీలు సంఖ్య. 6/2015**

**తేదీ.21 జనవరి, 2015**

వీరి మధ్య:

కె. సురేష్ బాబు...

**అప్పీలుదారు**

**మరియు**

కె. శ్రీనివాసులు మరియు ఇతరులు...

**ప్రతివాదులు**

అప్పీలుదారుని తరపు న్యాయవాది : కుమారి వి.హిమబిందు

ప్రతివాదుల తరపు న్యాయవాది : ----

న్యాయస్థానము ఈ క్రింది తీర్పును వెలువరించినది: -

**తీర్పు:**

సీనియర్ సివిల్ జడ్జి, కడప వారు ఐ.ఏ.సంఖ్య.1130/2012 లోని ఓ.ఎస్.సంఖ్య.204/2012లో జారీ చేసిన ఉత్తర్వు తేది.17-11-2014ని బట్టి, ఈ సివిల్ మిస్ లేనియస్ అప్పీలును దాఖలు చేసిరి.

అప్పీలుదారు తరపు న్యాయవాది కుమారి వి.హిమ.బిందు యొక్క వాదనలు విని, రికార్డులను పరిశీలించితిమి.

సూట్ షెడ్యూల్ ఆస్తి విభజన కొరకును ప్రత్యేక స్వాధీనము కొరకును మొదటి ప్రతివాది పైన చెప్పిన సూట్ ను దాఖలు చేసెను.ఉమ్మడి కుటుంబము యొక్క నిధి నుండి తీసిన పైకముతో, అతని తల్లి సూట్ షెడ్యూల్ ఆస్తిని కొన్నందున, అట్టి ఆస్తిలో వాటాకు అతడు అర్హుడని వాదించెను.సూట్ పరిష్కారము కొరకు, ఉండగా, సూట్ షెడ్యూల్ ఆస్తిని మూడవ వ్యక్తులకు అన్యా

క్రాంతము చేయకుండా, రెండవ ప్రతివాది మరియు అప్పీలుదారుడు అనగా, ఒకటవ, రెండవ ప్రతివాదులను నిరోధించవలెనని కోరుతూ మొదటి ప్రతివాది అట్టి సూట్ పరంగా, ఐ.ఏ.సంఖ్య.1130/2012లో ఇంజక్షన్ పిటిషన్ వేసెను.అప్పీలుదారుడు అతని తల్లి, ఆమె జీవితకాలములో తేది.27-04-2002 నాడు రిజిష్టర్ చేయించిన వీలునామా ఆధారముగా అట్టి అప్లికేషన్ ను అడ్డు కోనెను.

సంబంధిత కక్షిదారుల యొక్క అభ్యర్ధనలను పూర్తిగా పరిశీలించి, దిగువ కోర్టువారు ఇంజక్షన్ పిటిషన్ ను ఆమోదించిరి. వారి పరిశీలన ఈ క్రింది విధముగా నున్నది. అప్పీలుదారుడు/రెండవ ప్రతివాది అతని తల్లికి స్వంత ఆదాయము కలదని గానీ, అట్టి ఆదాయము నుండి ఆమె తేది.26-04-1991 నాటి విక్రయ దస్తావేజు క్రింద ఆస్తిని కొనినట్లుగా, బాహ్యముగా ఎలాంటి రుజువును చూపలేకపోయెను.

సూట్, దిగువ కోర్టులో ఇంకనూ పరిష్కరించబడనందున, అప్పీలు దారుని తల్లి తేది.27-04-2002లో రిజిష్టర్ చేయించిన వీలునామా ఆధారముగా అప్పీలుదారునికి యాజమాన్య హక్కు కలదా అను అంశముపై అంతిమ తీర్మానము చేయుటకు నేను ముందుకు పోలేను. అయిననూ విభజన కొరకు వేసిన సూట్ ఇంకనూ పరిష్కరించబడనందున సూట్ షెడ్యూల్ ఆస్తి అన్యాక్రాంతము అయితే, మూడవ వ్యక్తి ప్రయోజనమునకు దోహద పడును.అందువలన అప్పీలుదారుడు మరియు రెండవ ప్రతివాది సూట్ షెడ్యూల్ ఆస్తిని అన్యాక్రాంతము చేయకూడదని దిగువ కోర్టు వారిచ్చిన ఇంజక్షన్ ఉత్తర్వులలో జోక్యము చేసుకొనవసరము లేదని నా అభిప్రాయము.

ఆ ప్రకారముగా, సివిల్ మిస్ లేనియస్ అప్పీలు కొట్టివేయబడెను. అయిననూ, ఈ ఉత్తర్వు కాపీ అందిన తేది నుండి ఆరు నెలల లోపుగా, సూట్ ను దిగువ కోర్టు వారు పరిష్కరించవలెనని ఆదేశించబడెను మరియు సూట్ పరిష్కారము చేయునపుడు ఈ అప్పీలులో జారీ చేసిన ఉత్తర్వులోని పరిశీలనలు ప్రభావితము కాకుండా దిగువ కోర్టువారు సూట్ ను పరిష్కరించాలని ఆదేశించిరి.

సి.ఎమ్.ఏ కొట్టివేయబడినందున దానికి అనుబంధముగా గల

సి.ఎమ్.ఎ.ఎమ్.పి.సంఖ్య.9/2015 వైఫల్యము చెందినట్లుగా పరిష్కరించ బడినది.

న్యాయమూర్తి సి.వి.నాగార్జున రెడ్డి

తేదీ: 21 జనవరి, 2015